Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం, 18 సెప్టెంబర్ 2024
పేజీలు: 06



# కామారెడ్డి లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

## అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రజా పాలన దినోత్సవ వేడుకకు వచ్చిన ప్రజాప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా ప్రజలకు, తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా అప్పటి వరకు పల్లెల్లో నెలకొన్న వెట్టి చాకిరి, భావవ్యక్తీకరణ పై ఆంక్షలు, మాతృభాషా అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు తొలగి 17 సెప్టెంబర్ 1948న హైదరాబాద్ సంస్థానం రాజరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచుతూ సర్వ మతాలను సమాదరిస్తూ శాంతిసామరస్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలతో ప్రభల విల్లుచున్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందని చెప్పారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తుందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 3.54 కోట్ల మంది మహిళలకు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీని ద్వారా మహిళలకు 69.98 కోట్లు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. గృహ జ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,56,670 గృహ విద్యుత్ కనెక్షన్లకు జీరో బిల్లు జారీ చేసినట్లు చెప్పారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం నాలుకోట్ల 84 లక్షల రూపాయల రాయితీని అందజేసిందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 1,43,899 మంది వినియోగదారులకు 2 లక్షల 97 వేల 121 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం 8 కోట్ల 56 లక్షల రూపాయల రాయితీని అందించిందని చెప్పారు. రైతులకు పంట రుణాల మాఫీ2024 పథకాన్ని ప్రభుత్వం అమలు చేసిందని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 91 వేల 259 మంది రైతుల ఖాతాలలో 646 కోట్ల 47 లక్షల





2





# వెళ్లి రావయ్యా...

# బై బై గణేశా...





- గంగమ్మ ఒడికి చేరిన గణపయ్యలు
- రెండు రోజులుగా కొనసాగుతున్న గణేష్ శోభాయాత్ర.
- 500 పైచిలుకు గణేష్ ల నిమజ్జనం...
- జనసంద్రమైన జిల్లా కేంద్రం.

కామారెడ్డి డెస్క్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే గణేష్ శోభయాత్రకు ప్రత్యేక స్థానం ఉంది. సోమవారం రాత్రి 9 గంటలకు ప్రారంభమైన గణేష్ నిమజ్జన శోభాయాత్ర మంగళవారం రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. గంగమ్మ ఒడికి గణపయ్యలు చేరుకుంటున్నారు. సుమారు 500 కు పైన గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్ర సమీపంలోని అడ్లూరు ఎల్లారెడ్డి చెరువులో గణపయ్యలు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. ఈ సందర్బంగా ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టారు. ఐదు భారీ క్రేన్లను ఉపయోగించి నిమజ్జనం కొనసాగిస్తున్నారు. విగ్రహాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ యంత్రాంగం ఎన్నడూ లేనివిధంగా భారీ క్రేన్లతో పాటు గజ ఈతగాలను, రెడ్ లైట్ లను చెరువు వద్ద ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. భారీ పోలీసు

2

సూర్య

బుధవారం, 18 సెప్టెంబర్ 2024

# కామారెడ్డి లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

( మొదటి పేజీ తరువాయి )





రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు ఉచిత కరెంటు జిల్లాలో 1,09,436 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 24 గంటల పాటు నిరంతర ఉచిత విద్యుత్తును సరపర చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి నిరంతర సరఫరా గురించి 25 కెవిఎ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ శ్రీ పథకం కింద ఐదు లక్షల వరకు ఉన్న వైద్య ఖర్చుల పరిమితిని, 10 లక్షల రూపాయల వరకు తమ ప్రభుత్వం పెంచిందని తెలిపారు. అదనంగా ఆరోగ్యశ్రీ పరిధిలో 163 వ్యాధుల చికిత్సలను చేర్చి మొత్తం 1,672 వ్యాధుల చికిత్సలను అందిస్తే పేద ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కార మార్గం చూపినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల ఇల్లు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. రైతులకు పంటల బీమా పథకం వర్తింప చేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకం కింద రైతుల తరఫున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వ్యవసాయ, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విలేకరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదాలు చెప్పారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు వీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డీఎఫ్ఓ నిఖిత, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ, అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా.... బై బై గణేశా......

( మొదటి పేజీ తరువాయి )









బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి కూడా గణేష్ శోభయాత్ర కన్నుల పండుగ కొనసాగుతుంది. స్టేషన్ రోడ్ లోని ఇందిరా చౌక్ వద్ద నుండి ప్రారంభమైన యువజన సంఘం గణేష్ శోభాయాత్రతో మంగళవారం రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. ప్రత్యేక వాహనాలలో గణనాధులను ప్రత్యేకంగా అలంకరించుకొని డాన్సులు చేస్తూ గణపయ్యను తుది వీడ్కోలు పలికేందుకు బాయ్ బాయ్ చెప్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ టేక్రియాల్ సమీపంలో గల గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. సమన్వయంతో సామరస్య పూర్వకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనం లో జాగ్రత్త వహించాలని గజ ఇతగాలను సూచించారు. మరింత లైటింగ్ సదుపాయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరా చౌక్ నుండి స్టేషన్ రోడ్డు మీదుగా సుభాష్ రోడ్, జేపిఎన్ చౌరస్తా, రామ్ మందిర్, గోపాలస్వామి రోడ్, పాన్ చౌరస్తా మీదుగా పెద్ద బజార్ మీదుగా, రైల్వే కమాన్ మీదుగా, నిజాంసాగర్ చౌరస్తా, నుండి కొత్త బస్తా కొత్త బస్టాండ్ నుండి చేరుకుంటున్నాయి. విగ్రహాల చాలా వానాల తాకిడి తో ఎప్పటికప్పుడు చెరువులో గణనాథులను నిమజ్జనం చేస్తూ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా అధికారులు చూస్తున్నారు.. రెవెన్యూ, విద్యుత్, పోలీస్, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో శాంతియుత వాతావరణంలో నిమజ్జనం కొనసాగిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ నిమజ్జన శోభాయాత్ర బుధవారం ఉదయం వరకు కూడా గణేష్ శోభయాత్ర కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. దీనికి సిద్ధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో పాటు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మున్సిపల్ కమిషనర్ సుజాత, మున్సిపల్ కౌన్సిలర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని చూడడానికి పట్టణ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. చెరువులోకి ఎవరు వెళ్లకుండా ప్రత్యేక భారీకేడ్ల ను ఏర్పాటు చేశారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.

## జాతీయ జెండా ఎగరవేత.

ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.





ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు పట్టణంలోని మునిసిపల్ మండల ప్రజా పరిషత్ మండల రెవెన్యూ కార్యాలయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ., సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ప్రజల సంక్షేమాన్ని కోరుతూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశ రాజరికం నుండి విముక్తి పొందిన అనంతరం ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న, కౌన్సిలర్లు, సిబ్బంది, మండల రెవెన్యూ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.

రాజంపేట, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట బస్టాండ్ లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణతల్లి కి పాలాభిషేకం చేసి అనంతరం టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని భావించిన దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసినందు కు నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %దీ=ూ% రాష్ట్ర మాజీ కార్యదర్శి అశోక్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు చింతల స్వామి, నాయకులు మాల్లగారి బాలయ్య, సిద్దిరములు, మచ్చ భాస్కర్, చింతల శ్రీను, భాగయ్య, ఇర్షదు, ఆశు, బస్సా సింహం, ముంతాజ్ అలి, సాధుల శివ, గంగారాం, మంగలి గంగాధర్, నాయిని స్వామి, ఎర్రన నర్సింహులు, సుదర్శన్, సాయులు తదితరలున్నారు.

# ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి.

బీర్కూర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్థానిక మండల నాయకులతో కలిసి ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటామని మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బస్వరాజ్ , అవారి గంగారం, మన్నాన్, అబ్దుల్ హైమద్, కోరి మేరఘు, పంచాయతీ కార్యదర్శి గంగారం తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాథులు..

**రెంజల్ సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 17 :** తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఉదయం సాయంత్రం వేళలో పూజా కార్యక్రమాలను గణనాథునికి ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలలో ని సార్వజనిక్ మరియు కాలనీలలో వెలిసినటువంటి గణనాథుల ఊరేగింపు శోభయాత్ర శోభయమానంగా నిర్వహిస్తూ గంగమ్మ ఒడికి ఒక్కొక్కటిని చేరవేర్చారు. తొమ్మిది రోజులపాటు పూజల అందుకున్న విగ్రహాలు మండపాలను వదిలి వెళ్లడంతో మళ్ళీ రావయ్య గణనాథుడా అంటూ వేడుకున్నారు. డీజే చప్పుడులతో యువతి, యువకుల నృత్యాలు, కోలాటాలు మధ్య గణనాథుని సాగనంపారు. ఈ వేడుకలలో సార్వజని గణేష్ మండలి నిర్వాకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.





తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నాగిరెడ్డిపేట్ మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాల యాల వద్ద అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్ చారీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్ రావ్, వ్యవసాయ కార్యాలయంవద్ద ఏవో హరి వెంకట ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాయాల వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుల వృత్తులను కాపాడుకోవాలి..

రాజంపేట, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్





కుల వృత్తులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని రాజంపేట విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగభూషణం చారి చెప్పారు. రాజంపేట మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అనంతరం పనిముట్లకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండి సమాజంలో ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు కమ్మరి లక్ష్మీనారాయణ చారి, సభ్యులు కమ్మరి శంకరాచారి, కమ్మరి నాగరాజ్ చారి, కుంబాజి రాము చారి, కుంబాజి రాములు చారి, కమ్మరి నరేష్ చారి, కమ్మరి రాజు చారి, కమ్మరి వెంకటేష్ చారి, కుంబాజి హనుమండ్లు చారి మరియు కుంబాజి లక్ష్మణ్ చారిలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా

## బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి
సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు బీజేవైఎం ఆధ్వర్యం లో రక్త దానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ., నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు పక్షోత్సవాలు నిర్వహించనున్నమని అన్నారు. అందులో భాగంగా స్వచ్చత అభియాన్, రక్త దాన శిబిరాలు, హెల్త్ క్యాంపులు నిర్వహణ, బీజేపీ సభ్యత్వ డ్రైవ్ నిర్వహణ, పోటో ఎగ్జిబిషన్ లు, కళాశాల, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ లు, నరేంద్ర మోది సేవాభావం గురించి మేధావులతో సదస్సులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. విశ్వ గురువుగా భారత్ ను నిలపడం కోసం గత 10 సంవత్సరాలుగా అహర్నిశలు కష్ట పడుతున్న నరేంద్ర మోదికి దేశ ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని, వారు అవినీతి రహిత భారత్ కోసం, దేశం కోసం ధర్మం కోసం ఇలాగే ఎప్పుడు ఆరోగ్యం వతులుగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, నాయకులు భరత్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి రవీందర్, వెంకట రెడ్డి, రఘు, రజినీ కాంత్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# విమోచనం కాదు.. విలీనము కాదు..

## ముమ్మాటికి విద్రోహ దినమే.

**బోధన్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**




విమోచనం కాదు, విలీనము కాదు, ముమ్మాటికి విద్రోహ దినమే అంటూ బోధన్ పట్టణంలోని పీ.ఆర్.టీ.యూ భవన్ లో సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ బోధన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించడం జరిగింది. 1946 నుంచి 51 వరకు భూస్వామ్య రాచరిక బానిసత్వం పై తిరగబడి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని, దొరల గడీల బాని సత్వం పై ఎక్కుపెట్టిన పోరాటం అని నైజాం రజాకారు మూకల జమీందారీ ఆగడాలపై సాగించిన సమరం అని నైజాం ప్రభువు భూస్వాముల, జమీందారుల రక్షకుడని వేల,లక్షల ఎకరాల కబ్జాదారులు. గ్రామీణ ప్రాంతాన్ని, రైతాంగాన్ని తమ గుప్పిట పెట్టుకొని ఆధిపత్యం చేశారని, ఫ్యూడల్ రాచరికపు నీడలో ప్రజలు నరకం అనుభవించారని, అట్టి ఫ్యూడలిజంపై హిందూ, ముస్లింలు ఐక్యంగా సాగించిన పోరాటమే చారిత్రాత్మక మైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని, అట్టి మహత్తరమైన పోరాటం ద్వారా 3 వేల గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాల భూ పంపిణీ ఇంకా అనేక సామాజిక విజయాలను సాధించారని, సెప్టెంబర్ 17న నైజాం ప్రభువుతో నెహ్రూ, పటేల్ రాజీ ఒప్పందముతో ఒక నెత్తురు చుక్క కూడా చిందించకుండా నైజాం లొంగిపోయా డని ఆ తరువాత కమ్యూనిస్టు యోధులను నిజాం రాజు కంటే ఎక్కువ మందిని సైన్యాలు కాల్చి చంపిందని, ప్రజలను హింసించిందని, జైళ్లలో బంధించారని, ప్రజల చేతుల్లోకి వచ్చిన భూమిని తిరిగి జమీందారులకు అప్పగించారని అందుకే సెప్టెంబర్-17 పోరాటాన్ని బూర్జువా పాలకవర్గం అణచటానికి ఎంచుకున్న రోజు. ప్రజా విముక్తి పోరాటానికి విద్రోహం జరిగిన రోజు అని అన్నారు.

# ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలను అవమానించారు

## బిఆర్ఎస్ నాయకులు



**బిక్కనూర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను అవమా నించాడని, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అందె మహేందర్ రెడ్డి, బోండ్ల రాంచంద్రం, నాగర్తి భూంరెడ్డి, చిన్న సాయిరెడ్డి, సాయిరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, వేణు, ప్రభాకర్, కోడూరి సాయ గౌడ్, రాజిరెడ్డి, వెంకన్న, మల్లేశం, సిద్ధారెడ్డి, బస్వయ్య, ఉప్పరి సాయిలు, నవీన్, బాలకృష్ణ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరంగం సృష్టించిన కౌన్సిలర్..

## చెత్త వాహనం అద్దాలు ధ్వంసం.



**ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్** : ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 36 వ వార్డు కౌన్సిలర్ వీరంగం సృష్టించాడు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మూడు చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించడానికి ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న 36 వార్డ్ కౌన్సిలర్ డార్లింగ్ రమేష్ చెత్త తరలించే వాహనాలను చూసి అగ్రహం పెంచుకున్నాడు. ఏడాదికాలంగా చెబుతున్నప్పటికీ నా వార్డులోకి చెత్త వాహనాలను రాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ట్రాలీ ఆటో అద్దాలను ధ్వంసం చేశాడు. దీంతో అవాక్కైన సిబ్బంది ఏమి చేయాలో అర్థం కాలేదు. ఒక్కసారిగా అనుకోని సంఘటన చోటు చేసుకోవడంతో ఏర్పాట్లను నిలిపివేశారు. కొన్ని రోజులుగా అధికారుల దృష్టికి చెత్త వాహనాల విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం రాలేదని అన్నారు. కాగా నూతనంగా ఏర్పాటు చేసిన చెత్త వాహనాన్ని ధ్వంసం చేసిన నిందితుని పై చర్యలు తీసుకోవాలని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. వాహనాలను ప్రారంభించక ముందే ధ్వంసం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

# ఎల్లారెడ్డిలో ఘనంగా విశ్వ కర్మ జయంతి.

- కుల వృత్తులను రక్షించుకోవాలి.
- అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశ్వ నాదం చారి, సంగమేశ్వర చారి.





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**

కుల వృత్తులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విశ్వా నాదం చారి, సంగమేశ్వర చారి అధ్వర్యంలో మంగళవారం విశ్వ కర్మ జయంతి నీ పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ఎర్ర మన్ను కుచ్చపైన వీరబ్రహ్మాం చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘనంగా జయంతిని నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి విశ్వబ్రాహ్మణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ లో పోతులూరి వీరబ్రహ్మంనీ కీర్తిస్తూ నినాదాలు చేస్తూ ఆయన నామ స్మరణ చేస్తూ పోలీస్ స్టేషన్, పెద్ద మజీద్మీదుగా గాంధీ చౌక్, అంబేద్కర్ మీదుగా ఎర్రమను కుచ్చాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా ఉండి సమాజంలో ముందుకు పోవాలని సూచించారు. కులవృత్తులను రక్షించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల విద్యాసాగర్ చారి, ఉపాధ్యక్షులు కలికర్ చారి, నాగభూషణం చారి, రాంచెందర్ చారి, రాజేశ్వర చారి, సభ్యులు నవిన్ చారి రమేష్ చారి, శ్రీనివాస్ చారి, రామన చారి , వినోద్ చారి, భూషణ్ చారి కమ్మరి పరమేశం చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ కమిటీకి 11 వేలు అందజేత .



**ఎడపల్లి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్** : ఎడపల్లి మండల కేంద్రంలో నయాబాద్ లో నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ అభివృద్ధి కొరకు భక్తులు హనుమాన్లు గౌడ్ 11 వేల రూపాయలను ఆలయ కమిటీకి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా 11000 రూపాయలు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించానని సంతోషం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎల్లా గౌడ్, నటరాజ్ గౌడ్, దయానంద్ గౌడ్, పుట్ట నర్సాగౌడ్, మల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 17**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సమక్షంలో మీ కోసం మేము సేవా సమితి వ్యవస్థాపకులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లను మరియు పెన్నులను, ఇతర సామాగ్రి అందించినట్లు తెలిపారు. భారతదేశం యొక్క చరిత్రను విదేశాలలో తెలుపుతూ, దేశానికి అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మహానీయులను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి పాలాభిషేకం

**సదాశివనగర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్**



సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండాలో బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మలివిడత ఉద్యమ నాయకుడు మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు మాట్లాడుతూ., తెలంగాణ ఉద్యమ వ్యతిరేకుల చేతిలో అధికారం ఉన్నందువల్లనే తెలంగాణ తల్లికి అవమానం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ విమోచన దినం సందర్భంగా అవమానం జరిగిన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్జేపల్లి తండా మాజీ సర్పంచ్ అనిల్ నాయక్, ఉత్తనూర్ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు దొడ్లే రవి, వజ్జాపల్లి మాజీ ఎంపీటీసీ సర్దార్ నాయక్, యాచారం మాజీ సర్పంచ్ లతా రమేష్, ఉత్తునూర్ మాజీ ఉపసర్పంచ్ శివ, నాయకులు చంద్రు నాయక్, గంగారాం, బలరాం, పరశురాం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అసాధారణ ప్రతిభ కనబర్చిన కళాశాల ఆణిముత్యం హరిత.

### ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 17**

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి విద్యార్థిని బి. హరిత ఈనెల 2 నుంచి 13 వ తారీకు వరకు నిర్వహించిన ఆల్ ఇండియా తల సైనిక్ క్యాంపులో పాల్గొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా తల సైనిక్ క్యాంపులో బి.హరిత బీ.ఎస్సీ (ఎం.పీ.సీ రెండవ సంవత్సరం )అసాధారణ ప్రతిభ కనబరిచి అబ్స్టాకల్స్ విభాగంలో కాంస్య పథకం సాధించిందని ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్. ఏ సుధాకర్ తెలిపారు. విశేష ప్రతిభ పాఠవాలు కనబరిచి కాంస్య పథకం కైవసం చేసుకున్నందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ విద్యార్థి హరితను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ.సుధాకర్ ఇన్చార్జి పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ రాజ్ గంభీర్ మరియు ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీబీపేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

బీబీపేట్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలో మంగళవారం నాడు విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశ్వకర్మ సంఘం మహిళా సభ్యులు ఏకరూప దుస్తులతో మంగళ హారతులు ధూప దీప నైవేద్యాలతో ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ శివ సాయి గణేష్ యూత్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్17, సూర్య మేజర్ న్యూస్.



మండలంలోని గోలి లింగాల గ్రామంలో గణేష్ మండపం వద్ద శ్రీ శివ సాయి గణేష్ యూత్ మండలి, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమంలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులు పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని వినాయకుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ గౌడ్, మోహన్ రెడ్డి, మహేష్, చందు గౌడ్,హరి, సంతు, బాబు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



సదాశివనగర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్ : సదాశివనగర్ మండల కేంద్రంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వ బ్రాహ్మణ సంఘం అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సృష్టికర్త శ్రీ విరాట్ విశ్వకర్మ అని అన్నారు. చిత్రం పటం వద్ద పని ముట్లను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు వడ్ల బాల్ రాజు, ప్రదాన కార్యదర్శి రాజ మహేందర్, కోశాధికారి వడ్ల వెంకటేశం , సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన ఎంపీడీవో

బిక్కనూర్, సెప్టెంబర్ 17, సూర్య మెజార్ న్యూస్

మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. నీటి పన్నులు, ఇంటి పన్నుల రసీదు పుస్తకాలను పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రతి రసీదును భద్రపరచాలని, గ్రామంలో పేరుకుపోయిన ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు ను వేగవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కు సూచించారు.



# మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం







బిక్కనూర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సాయికుమార్, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి దివ్య, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, రైతు వేదికలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్, సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, అంతంపల్లి సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, అంతంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారిని రాధారెడ్డి, పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

ఎడపల్లి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్





భారత యశస్వి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మంగళవారం ఎడపల్లి మరియు జానకంపేట్ గ్రామం లో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ., ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను గురించి కొనియాడారు. అనంతరం గ్రామ పంచాయతి పారిశుద్ధ్య కార్మికులకు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) సహకారంతో సన్మానం మరియు బట్టల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కొల ఇంద్రకరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల నాయకులు లక్ష్మణ్ గౌడ్, సృజన్, కిరణ్,గెంటె శ్రీనివాస్ యాదవ్,కంజరి అభినవ్, కంజరి ప్రదీప్,ద్యాకం సాయిలు, శివ చైతన్య, ప్యాట గంగాధర్, భట్టు రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.

♦ జెండా ఎగుర వేసిన ఆర్డీవో మన్నె ప్రభాకర్.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆయా కార్యాలయాలలో అధికారులు జెండా ఎగుర వేసారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన సందర్భంగా ఆర్డీవో మన్నె ప్రభాకర్ తాసిల్దార్ మహేందర్ కుమార్ లు జెండా ను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ., సువిశాల భారత వానిలో తెలంగాణ అంతర్భాగమైన రోజుగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు ప్రజాపాలన దినోత్సవం జరుపు కుంటున్నామని ఆయన అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడివో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మహేందర్ కుమార్, శిశు సంక్షేమ శాఖ అధికారిని సరిత వ్యవసాయ కార్యాలయంలో ఏవో, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అధికారులు కార్యాయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి ఎదుగని వెంకటేశం, సబ్ ట్రెజరీ అధికారి సురేష్, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తో పాటు రెవెన్యూ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు భూమి దక్కే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం..

## సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే.

ఆర్మూర్ ప్రతినిధి
సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటమని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో గల సిపిఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట లో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి పెట్టారని అన్నారు. ఆ పోరాటంలో సుమారు 4000 మంది అమరులయ్యారని దీనికి కమ్యూనిస్టుల స్ఫూర్తి నిలుస్తుంది అన్నారు. వారి త్యాగాల ఫలితం వృధా కాలేదని 10 లక్షల ఎకరాల భూమి పంచి పెట్టడం హర్షించే విషయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు తప్ప ఎవరు కారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజలు తమ హక్కులకై ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండ గంగాధర్, సిపిఎం పార్టీ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు తొగటి భూమన్న, సాయిలు, కుల్దీప్ శర్మ, కిషన్, కపిల్, అశోక్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు







మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 17

మాక్లూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మెన్ భూరోల్ల అశోక్ జాతీయ జెండాను ఎగురవేశారు. మాక్లూర్ ఠాణాలో ఎస్ఐ రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛత హీ సేవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ క్రాంతి, తహశీల్దార్ శేఖర్ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి.

- గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ సమావేశాలు.
- ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి.

నాగిరెడ్డిపేట్
సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్



నాగిరెడ్డిపేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుంబిగించి పార్టీ కోసం పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వాసురెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యుడు రాంచంద్రారెడ్డి లు కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని వదల్ పర్తి, పోచారం, మాల్తుమ్మెద, గోలి లింగాల్ గ్రామాలలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించెలా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేస్తూ, ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సోసైటీ అద్యక్షుడు ఆకిడి గంగారెడ్డి, విక్రాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల బీసీ సంఘం అధ్యక్షులు కుమార్, కార్యదర్శి మురళి గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరాం గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, సంజీవులు, జగన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలకు బదిలీపై వచ్చిన 13 మంది ఉపాధ్యాయులు

సదాశివనగర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు బదిలీలలో భాగంగా 13 మంది ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చినట్లు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ బదిలీపై ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాస్, నవీధ్, సరూప, సవిత రాణి, భాగ్యలక్ష్మి, అనిత, రాజిరెడ్డి తో పాటు మరో ఐదుగురు ఉపాధ్యాయులు పాఠశాలకు బదిలీపై వచ్చారని ప్రిన్సిపాల్ చెప్పారు. బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని, విద్యార్థులకు తమ తమ సబ్జెక్టులలో సులభతరంగా బోధించాలని ప్రిన్సిపాల్ సూచించారు.



# గోపాల్ పేట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా రాం ప్రసాద్.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్ :నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా రాం ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపాల్ గా పనిచేసిన శ్రీలత మెదక్ జిల్లా పెద్ద శంకరం పేట మోడల్ స్కూల్ కు బదిలీ అయి వెళ్లారు. ఆమే స్థానంలో సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న రాం ప్రసాద్ గోపాల్ పేట్ మోడల్ స్కూల్ కు బదిలీ అయి వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో సుమారు పదేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహించిన ప్రిన్సిపాల్ శ్రీలత తో పాటు ఈ పాఠశాలలో పనిచేస్తున్న 11 మంది ఉపాధ్యాయులు ఇక్కడి నుంచి బదిలీ అయి వెళ్లారు. వారి స్థానంలో ప్రిన్సిపాల్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఇక్కడికి బదిలీపై వచ్చారు.



# ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో జెండా ఎగిరవేసిన చైర్మన్ ఎగుల నర్సింలు.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్

ప్రజాపాలన సందర్భంగా అధ్యక్షులు ఎగుల నర్సింలు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సొసైటి చేర్మెన్ ఏగుల నర్సింలు చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్ డైరెక్టర్లు మర్రి సూర్య ప్రకాష్, ఎంగళ బాలరాజు, లంబాడి లక్ష్మణ్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, నాగం గోపికృష్ణ ,తో పాటు కార్యదర్శి విశ్వనాథ%శీ%, సిబ్బంది పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ ఆలయంకు ఐదు కిలోల గంట విరాళం.

## దాత పైడి గోపాల్ రెడ్డి ని సన్మానించిన గౌడ సంఘం ప్రతినిధులు

సదాశివనగర్, సెప్టెంబర్ 17, సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంకు 5 కిలోల పంచ లోహ గంటను మంగళవారం రిటైర్డ్ టీచర్ పైడి గోపాల్ రెడ్డి తన బార్య సావిత్రి జ్ఞాపకార్థం విరాలంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అద్వర్యంలో గోపాల్ రెడ్డి ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు గంగ గౌడ్, ఉమాకాంత్ గౌడ్, రాజేందర్ గౌడ్, నర్సా గౌడ్, చిన్న రాజేంద్ర గౌడ్, చౌదరి పేట రాజిరెడ్డి, పైడి విజయ తదితరులు పాల్గొన్నారు.

